# మోదీ చేష్టలతో దేశం ప్రమాదంలో ఉంది

ప్రజాస్వామ్యం కోరుకునే
ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ కు ఓటెయ్యాలి

రాహుల్ ప్రధాని కాగానే
దేశంలో 30 లక్షల ఉద్యోగాల భర్తీ.

మతం పేరుతో దేశాన్ని విభజించడం తప్ప
మోదీ చేసింది ఏమీ లేదు.

బిజెపి బారాసాలకు ఓటు వేసి
వృధా చేయవద్దు

కోదాడలో ఎన్నికల ప్రచార సభలో బిజెపి పై
విరుచుకుపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాజీ
మంత్రి జానారెడ్డి ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి



కోదాడ ఏప్రిల్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి ) 10 సంవత్సరాల మోడీ పాలనలో చేసిన చేష్టలతో భారతదేశం ప్రమాదంలో పడిందని,ప్రజాస్వామ్యం కోరుకునే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని భారీ నీటిపారుదల,పౌరసరఫ్రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గురువారం కోదాడలో పార్లమెంటు ఎన్నికల ప్రచార సభ లో పాల్గొని మాట్లాడారు . మోడీ, బిజెపిపై మంత్రి విరుచుకుపడ్డారు. బిజెపి మతం పేరుతో దేశాన్ని విభజించడం తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. మోడీ విధానాలను విమర్శించిన ప్రతి ఒక్కరిని చివరకు ముఖ్యమంత్రిలను సైతం వదిలిపెట్టకుండా కేసులు పెట్టి జైలు లోకి పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు . బిజెపి తెలంగాణకు అన్యాయం చేసిందని అన్నారు. మోదీ మళ్లీ గెలిచి మూడోసారి ప్రధానమంత్రి అయితే ప్రజలందరికీ కష్టాలేనని అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఆనాడు సోనియాగాంధీ తెలంగాణకు కాజీపేట రైల్వే స్టేషన్, బయ్యారం స్టీల్ ప్లాంట్, కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఇస్తున్నట్లు ప్రకటిస్తే,తర్వాత అధికారంలోకి వచ్చిన బిజెపి 10 సంవత్సరాలలో ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఇటీవల గిరిజన యూనివర్సిటీకి శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కనీసం మద్దతు ధరకు మోడీ మర్చిపోయారని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు.న్యాయ,మీడియా సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని పాలన చేస్తున్నాడని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతున్నారని, 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రచార సభలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి ,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి,, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య మహబూబ్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

# మనిషీ మానవతా విలువలు కోల్పోవద్దు....



సామాజిక సేవ డబ్బు ఉన్నవాళ్లు మాత్రమే చేసేది కాదని మనసు ఉన్న ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదాంట్లో కొంచం లేనివారికి ఇస్తే సమాజం లో మార్పు తప్పకుండా వస్తుందని ఆశ భావం వ్యక్తం చేసిన సన్నీ కుమార్ రాపాక... ఉన్నత చదువులు చదువుకుని(M.SC) సమాజలో స్త్రీ ల పుట్టుక ఒక శాపం గా భావించే సమాజాన్ని వ్యతిరేకిస్తూ అలాంటి వారిలో ఎప్పటికైనా మార్పు రావాలని తనకు కూతురైన అక్షిత పేరు మీద 2015 లో అక్షిత ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి కొన్ని వేల మందికి సహాయాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్న సన్నీ కుమార్ రాపాక, సమాజం లో తమవంతు భాద్యతలు నిర్వహించాలనే సదుద్దేశంతో ఎంతో మందికి మార్గదర్షకంగా నిలుస్తు తనకు తోచినంతలో ఉచితంగా వందల మందికి అన్న దాన కార్యక్రమాలు, పదుల సంఖ్యలోఆర్ధిక సహాయాలు, కొన్న వందలమంది కుటుంబాలకి



నిత్యవసర సరుకుల పంపిణీ, వందల సంఖ్యలో ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఉచితంగా బాగ్ లు, నోట్ పుస్తకాలు, షూస్, స్టేషనరీ అందజేయటం,బడికి రాని 120 మంది పిల్లల తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని స్కూల్ లో చేర్పించడం, వందల మంది నిరుపేదలకు బట్టలు మరియు దుప్పట్లు పంచటం, వేసవి కాలం లో చలివెంద్రాలు ఏర్పాటు చేయటం, అనారోగ్యం తో బాధ పడుతున్న 100 మందికి పైగా వృద్ధులను హాస్పిటల్ లో చేర్పించటం,మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయటం, పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రోత్సాహకాలు గా బహుమతులు అందజేయటం,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా సామగ్రి అందజేయటం లాంటివి కాకుండా సమాజం లో మార్పును తెస్తు కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తు నేరుగా ప్రజలే ఆపదలో ఉన్నవారిని ఆదుకునేల చేయటం, బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు,ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయటమే కాకుండా కాకుండా సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నీ కుమార్ రాపాక గారిని పలువురు ప్రశంసిస్తున్నారు.


# బాధ్యతలు మరుస్తున్న అధికారులా...?

## అవినీతికి పరిమితమవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులా.....?

## తూతూ మంత్రంగా కూల్చివేతలా..?

## విజిలెన్స్ ఎన్ఫోర్మెట్స్ విభాగాయాలు ఉన్నాయా......?

సికింద్రాబాద్, ఏప్రిల్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): మహానగరంలో అక్రమ నిర్మాణాలు ఇష్టా రాజ్యాంగా వెలుస్తున్నాయి అందులోనూ సికింద్రాబాద్ సర్కిల్లో.. ఇష్టా రీతిన వెలుస్తున్న అక్రమ కట్టడాలు.. నిర్మాణాల నిమిత్తం బల్దియా నుంచి అనుమతులు తీసుకున్నా...అనుమతులు ఉల్లంఘించి అదనపు బహుళ అంతస్తులను అక్రమంగా నిర్మిస్తున్న... కొన్ని ప్రాంతాల్లో అసలు అనుమతులు తీసుకోకుండానే కొంతమంది నిర్మాణాలు చేపడుతున్న..అలాంటి అక్రమ నిర్మాణాల్లో ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకోవాల్సిన బల్దియా అధికారులు, ఫిర్యాదులు వస్తున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రముఖ దినపత్రికల్లో వస్తున్న కథనాలను సైతం ఖాతర చేయని మున్సిపల్ అధికారులు, కొన్ని సందర్భాల్లో కోర్టు ఆజ్ఞలు కూడా లెక్కచేయని అధికారులు... బాధ్యతలు మరిచి నిద్రిస్తున్నారా.... లేక అవినీతికి పరిమితమవుతున్నారా అనడంలో అతిశయోక్తి లేదు...ఒక వ్యక్తి ఇంటి నిర్మాణమై అనుమతుల కొరకు బల్దియాకు వినతి పత్రం సమర్పించినప్పటి నుండి అధికారులు పత్రాల్ని, స్థలాల్ని పరిశీలించి తగు పైకం ప్రభుత్వ ఖజానాల్లోకి జమ చేయించిన తర్వాతే షరతులతో కూడిన అనుమతి కల్పిస్తారు కొన్ని సందర్భాల్లో పెద్ద నిర్మాణాలు అయితే కొంత స్థలాన్ని బల్దియా పేరిట (మ్యూటేషన్) బదలాయించిన తర్వాతే (ఎందుకనగా ముందుగా చూపిన నిర్మాణ ప్రణాళిక ప్రకారం



కాకుండా వేరే విధంగా కానీ అనుమతులకు విరుద్ధంగా గానీ నిర్మించినా ఆ కట్టడాన్ని బల్దియా అధికారులు మ్యూటేషన్ చేయించిన స్థలాన్ని ఆధీనంలోకి తీసుకొనే అధికారం లేదా ఆ నిర్మాణాన్ని పూర్తిగా కూల్చే అధికారం అధికారులకు వుంటుంది) నిర్మాణాలకు అనుమతులు ఇస్తారు

పై స్థాయి అధికారులు అక్కడినుండి కిందిస్థాయి అధికారులకు చైన్ మెన్ లకి ఆ కట్టడాలపై నిఘా సారించేలా ఆజ్ఞలు జారీ చేస్తారు, అంతేకాకుండా తమ అధికార పరిధిలో అనుమతులు లేని నిర్మాణాలు వెలుస్తున్న ఉన్నతాధికారులకు విషయం చేర్చి పై అధికారుల ఆజ్ఞలతో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని కూల్చే అధికారం బల్దియా అధికారులకు ఉంది... అని కూడా మర్చిపోయారు అనడంలో సందిగ్ద పడవలసిన అవసరం వుంది.. అక్రమ నిర్మాణాలు గానీ, నిబంధనల అతిక్రమించి గాని బహుళ అంతస్తుల కట్టడాలు జరుపుతుంటే ప్రాథమిక స్థాయిలో అడ్డుకోవడానికి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు ఉన్నాయన్న సంఘతే మర్చిపోయినట్టున్నారుఅధికారులు... చైన్ మెన్ లు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఉన్నత అధికారులు బాధ్యతలు మరుస్తున్నారా లేక అవినీతికి అలవాటు పడి చూసి చూడనట్టు వదిలేస్తున్నారా... అనే అనుమానాలకు తావివ్వక మానదు.

ఇటీవల కాలంలో సికింద్రాబాద్ సర్కిల్లోని తార్నాక ప్రధాన రహదారిలో సెంట్ ఆన్స్ స్కూల్ ఎదురు స్థలంలో జి ప్లస్ 2 అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా వాణిజ్యపరమైన బహుళ అంతస్తులు అక్రమంగా నిర్వహిస్తున్నారని ప్రముఖ దినపత్రికల్లో వార్తలు ప్రచురితమైనా.. అధికారులు అటువైపుగా చూసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఒకే అక్రమ కట్టడంపై పలుమార్లు ఫిర్యాదులు వస్తే గాని లేదా అనేకమార్లు పత్రికల్లో కథనాలు వస్తే గాని అది కూడా ముడుపులందని కట్టడాలను మాత్రమే టార్గెట్ చేసి తూతూ మంత్రంగా కూల్చివేతలు చేస్తారనీ ప్రజలు వాపోతున్నారు వారసుగూడ, బౌద్ధ నగర్, సీతాఫల్మండి ప్రాంతాల్లో అనేక అక్రమ కట్టడాలు వెలుస్తున్న చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు, వారసిగూడ ప్రాంతంలో మూడు నిర్మాణాలకు సెల్లార్లు నిర్మిస్తున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి వదిలేస్తున్న అధికారులా లేక రాజకీయ నాయకుల ఒత్తిడికి గురై భయపడుతున్న అధికారులా అని సందేహ పడవలసిన అవసరం ఉంది.

అధికారులు ఎలాంటి భయానికి గాని ఒత్తిళ్ళ కు గాని లొంగకుండా విధులు నిర్వర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందనీ సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకి, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు చైన్ మెన్ లకి ప్రజలు బాధ్యతలను గుర్తు చేస్తున్నారు.

# చిన్నారికి కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఫ్రీ గా హార్ట్ ఆపరేషన్ చేయించిన మంగాయి సందీప్ రావు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 18బీ నిర్మల్ జిల్లా కుబీర్ మండల 'న్యూ సాంప్లీ'గ్రామానికి చెందిన కొత్మీరె వికాస్ కూతురు గౌతమి వయస్సు 8సంవత్సరాలు చిన్ననాటి నుండే గుండెలో రంద్రం ఉంది ఆర్థికంగా వాళ్ళ పరిస్థితి సరిగ్గా లేకపోవడం వాళ్లు ఆపరేషన్ చేయలేక పోయారు ఈ విషయన్ని బిలోలి గ్రామానికి చెందిన మంగాయి సందీప్ కి తెలియచేయగానే వెంటనే స్పందించి కిమ్స్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తో మాట్లాడి కిమ్స్ ఫౌండేషన్ ద్వారా 3 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే హార్ట్ ఆపరేషన్ను ఫ్రీగా చేయించడం జరిగింది ఈ రోజు సందీప్ కిషన్ రావు కిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి ఆ చిన్నారిని వాళ్ళ తల్లితండ్రులను పరామర్శించి ఖర్చులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# తిరిగి సొంతగూటికి చేరుకున్న తాజా మాజీ సర్పంచ్

## ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ని వీడి తిరిగి ఈ నెల 16 తేదిన సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో చేరడం జరిగింది. వెంకట్ రెడ్డిని , తన అనుచర వర్గాన్ని గురువారం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఎన్ని అవమానాలను భరించానని మళ్ళీ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఎన్నికల నియమావళిని పాటిస్తూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి తూకాలు సరిగా ఉండేలా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రతి ఒక్కరు రైతుల పక్షాన ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులు తాలు, పెళ్ల, మట్టి లేకుండా చూసుకొని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, రాజు నాయక్, రాజేందర్, శ్రీనివాస్, నారాయణ, రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బిపేట రాజ్ కుమార్, సంతోష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పశువుల దహార్తి కోసం తొట్టిని నిర్మించాలి

## ఎంపీడీవో ఆఫీస్ ముందు నిరసన

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 18:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీలో పశువుల తొట్టి నిర్మించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం. ఈ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ వైస్ ఎంపీపీ దోసల లత భర్త రాజు పశువుతోట్టి కబ్జా చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగిందని, కేటీఆర్ నియోజకవర్గంలో కేటీఆర్ కు తెలుస్తలేదా పశువుతోట్టి గురించి దాదాపు 6 నెలలు ఉద్యమం చేస్తున్న సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.టిఆర్ఎస్ పార్టీ నాయకులు కబ్జాలు చేస్తే పట్టించుకోవడం లేదని,స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అదే వేరే పార్టీ వారు కబ్జాలు చేస్తే మాత్రం పేపర్ స్టేట్ మెంటు ద్వారా ఖండించడం జరుగుతుందని స్వార్థ ప్రయోజనాల కోసం ఆ స్థలమును కబ్జా చేయడం జరిగిందని,బిఆర్ఎస్ పార్టీ వైస్ ఎంపీపీ దోసల లత భర్త దోసల రాజు కబ్జా చేయడం జరిగిందని అన్నారు.మూగజీవాలకు నీరు లేక అల్లాడిపోతున్నాయని దాహర్తి తీర్చుడానికి మళ్లీ అదే స్థలంలో పశువుల తోట్టిని పునర్నిర్మించాలని ఎన్నిసార్లు ఆఫీసులో అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకునే నాథుడు లేదని,వారు ప్రభుత్వ స్థలము ఉన్నదని చెప్పిన దానికి సంబంధించిన కాగితాలు తేవాలని వెళ్లి చెప్పిన వారిని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఎంపీడీవో మాజీ కార్మిక మంత్రి సుద్దాల దేవయ్య బోరు వేసి ప్రజల దాహార్తిని తీర్చిన నాయకుడు అదే విధంగా 2001 లో పశువుల తొట్టి నిర్మించారు.అటువంటి పశువుల తొట్టి కూలిపోవడం జరిగిందని,కూలిపోయిన పశువుల తొట్టిని వెంటనే నిర్మించాలని దోసల చంద్రం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు,మాల మహానాడు మండల అధ్యక్షులు లక్కం బాబు, నాయకులు దోసల కార్తీక్, దోసల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.